విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 3, డిసెంబర్ -2025 4 పేజీలు

నెల్లూరు జిల్లాలో టెక్స్‌టైల్స్ పార్క్ ఏర్పాటు వాస్తవమేనా?:లోక్ సభలో ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ పా ర్కుల పథకం కింద నెల్లూరు జిల్లాలో టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేసిందనేది వాస్తవ మేనా అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆరా తీశారు. మంగళవారం లోక్ సభలో ఈ మేరకు పలు ప్రశ్నలు వేశారు. ప్రాజెక్టు వ్యయం రూ. 103 కోట్లు కాగా.. పార్కులో 10 యూనిట్లను ఏర్పా టు చేయాలన్న ప్రతిపాదనలపై ఆయన ప్రశ్నించారు. ఇప్పటివరకు కేవలం రూ. 20 కోట్లు మాత్రమే గ్రాంట్‌గా విడుదల చేశారన్న విష యమై ఆయన వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్న లకు కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గరెటా లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ పార్క్స్ పథకం కింద, ప్రభుత్వం మార్చి 24, 2015న నెల్లూరు జిల్లాలో తారకేశ్వర టెక్స్‌టైల్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ఆమోదించిందన్నారు. దీని ప్రాజెక్టు వ్యయం రూ. 103.44 కోట్లు కాగా.. పెట్టుబడి మరియు ఉపాధి లక్ష్యం వరుసగా రూ. 223 కోట్లు, 2,275 ఉద్యోగాలన్నారు. కేంద్ర ప్రభుత్వ గ్రాంట్ రూ. 40 కోట్లలో ఇప్పటివరకు రూ. 20 కోట్లు విడుదలయ్యాయని చెప్పారు.

ప్రభుత్వానికి పార్టీ కార్యకర్తలే కీలకం :మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే వారికి భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు .నెల్లూరు నగరంలోని 28 డివిజన్లకు సంబంధించి నూతనంగా బాధ్యతలు చేపట్టిన నేతలతో మెడికల్ కాలేజ్ లోని కాంపు కార్యాలయంలో మంగళవారం మంత్రి నారాయణ సమావేశం అయ్యారు.పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలని వారిచేతసామూహికప్రమాణం చేయించారు.డివిజన్లలో పార్టీ బలోపేతంపై వారికి దిశా నిర్దేశం చేశారు .పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం మంత్రిమీడియాతో మాట్లాడారు.2024 ఎన్నికల్లో 72 వేల 489 ఓట్ల మెజారిటీతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించా రన్నారు .2014 చేసిన అభివృద్ధికి ప్రతిఫలాన్ని ఇచ్చారని ,అభివృద్ధిని కాంక్షించే అత్యధిక మెజారిటీని ప్రజలుఇచ్చారన్నారు..సుమారు 3600 మంది కార్యకర్తలు ఎన్నికల్లో కష్టపడ్డారని.. ప్రజల ఆకాంక్షలు తీరుస్తూ కార్యకర్తలకు అండగా ఉంటామని మంత్రి భరోసా కల్పించారు.. ఎన్నికల్లో చెప్పినదానికంటే ఎక్కువగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు .కార్యకర్తల సంక్షేమానికి ఏడాదికి 10 కోట్ల రూపాయలు నా సొంత నిధులు ప్రకటించానని

2 లో

పెంచలయ్య హత్యకు నిరసనగా నెల్లూరు బంద్

విశాలాంధ్ర-నెల్లూరు : ప్రజా కళాకారుడుపెంచలయ్య హత్యను నిరసిస్తూ వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నెల్లూరు జిల్లా బంద్ విజయవంతం బందు సందర్భంగా నెల్లూరు నగరంలో గాంధీబొమ్మ వద్ద నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ పార్టీ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు అనంతరం జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయిమాట్లాడుతూయువతను నిర్వీర్యం చేస్తూ, నేర సంస్కృతిని ప్రేరేపిస్తున్న గంజాయి, మత్తు పదార్థాలను ప్రభుత్వంపూర్తిగా నిషేధించాలని సిపిఐజిల్లా కార్యదర్శి సాయి అన్నారు.గంజాయి గ్యాంగ్ చేతిలో హత్య గావించబడ్డ ప్రజా కళాకారుడు కామ్రేడ్ కె. పెంచలయ్య హత్యకు నిరసన గా గంజాయి, మత్తు పదార్థాలను అరికట్టాలని నెల్లూరుజిల్లా ల వామపక్ష పార్టీ లు చేపట్టిన జిల్లా బందులో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారని అన్నారు.ఆంధ్రరాష్ట్రంలో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే గంజాయి రహిత రాష్ట్రాలుగా చేస్తామని చెప్పిన మాటలకే పరిమితలమయ్యాయని ఆచరణలో మాత్రం అమలు కాలేదనిసాయి మండిపడ్డారు. ఈరోజు ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గంజాయి హై స్కూల్ విద్యార్థుల స్థాయి నుంచి ఇంటర్మీడియట్ కాలేజీలు ఇంజనీరింగ్ కాలేజీలలో దీని ప్రాబ్లం అధికంగా ఉన్నదని వీటిని నివారించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించవలసి ఉన్నదని కానీ ఈ గంజాయి మాఫియా కు అండదండలు అందిస్తున్నటువంటి కొంతమంది రాజకీయ నాయకులు ఉన్నారని అటువంటి వారిపై ప్రభుత్వం కఠిన తీసుకొని చర్యలు తీసుకొని వారిని వారికున్న రాజకీయ పదవుల నుంచి ప్రజా ప్రతినిధులుగా ఉన్న వారిని తక్షణం ఆ పదవుల నుంచి తొలగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్ చేస్తుందని అరిగెల సాయి అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ఈరోజుసిపిఎం ఒక ప్రజా కళాకారుడిని గాయకుడినికోల్పోయిందనితెలిపారు. ఈరోజు ఈ దుర్ఘటనలో మృతి చెందిన పెంచలయ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియో ఇవ్వాలని అదేవిధంగా రెండు ఎకరాల భూమిని కూడా అందజేసి పెంచలయ్య భార్యకు ప్రభుత్వ

2 లో

కోవూరులో వామపక్షాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కామ్రేడ్ పెంచలయ్య హత్యకు నిరసనగా కోవూరులో సిపిఐ సిపిఎం ఇతర వామపక్షాల ఆధ్వర్యంలో జరిగిన బందు విజయవంతం అయిందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నంది పోగు రమణయ్య ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి లీలామోహన్ సిపిఎం నాయకులు గండవరపు శేషయ్యలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రజానాట్యమండలి కళాకారుడు సిపిఎం కార్యకర్త అయినటువంటి కామ్రేడ్ పెంచలయ్య గంజాయి బ్యాచ్ చేతిలో అతి దారుణంగా హత్యకు గురైన సందర్భంగా హమపక్ష పార్టీలు మరియు ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రకటించిన జిల్లావ్యాపిత బందులో భాగంగా కోవూరులోని బజార్ సెంటర్ నుంచి పెళ్లకూరు కాలనీ వరకు ర్యాలీ నిర్వహించి అన్ని షాపుల్ని మూసి వేయించి బందును విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు అదేవిధంగా నెల్లూరుకు శివారు ప్రాంతంలో ఉన్నటువంటి ఆర్డిటి కాలనీలో కామ్రేడ్ పెంచలయ్య గంజాయి బ్యాచ్ని మత్తు పదార్థాలు సరఫరా చేసే వారిని అసాంఘిక కార్యక పాలను నిర్వహించే వారిని ఆ గ్రామంలో ఉన్నటువంటి ప్రజలందరినీ సమీకరించి కమిటీలు వేయడంతో పాటు పోలీస్ శాఖ వారిని ఇతర పార్టీల వారిని కూడా ఆహ్వానించి చైతన్యవంతమైన కార్యక్రమాల నిర్వహిస్తున్నారని ఇతను ఉంటే తమ లక్షలాది రూపాయల వ్యాపారానికి అడ్డుపడతాడని గంజాయి బ్యాచి అతి దారుణంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇటువంటి ఘటనలు మరలా పునరావతం కాకూడదని అదేవిధంగా పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వానికి వామపక్షాలుగా సవాల్ చేస్తున్నామని ఇటువంటి ఘటనలు మరలా పునరావృతం అయితే వామపక్షాల ఆధ్వర్యంలో ప్రత్యక్ష దాడులకు దిగి గంజాయి బ్యాచిని ఈ జిల్లా నుంచి తరిమికొట్టే బాధ్యత తీసుకోవాల్సి వస్తుందని పోలీసుల్ని, ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బొమ్మి విజయకుమార్ ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుది విజయకుమార్ తల్లు సీనయ్య ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కామేశ్వరరావుసిపిఐ సిపిఎం కార్యకర్తలు ఈ బందులో పాల్గొని విజయవంతం చేశారు. చివరిగా బందును విజయవంతం చేసినందుకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నందిపోగు రమణయ్య కోవూరు నియోజకవర్గం ప్రజానీకానికి, వాణిజ్య వ్యాపార సంస్థల వారికి విద్యాసంస్థల వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఆజాద్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేసిన సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రజా కళాకారుడు పెంచలయ్య హత్యకు నిరసిస్తూ ఆజాద్ సెంటర్లో బంద్ నిర్వహించిన సిపిఐ నాయకులుఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలు వల్ల యువత చెడిపోతుందని యువత దేశానికి వెన్నుముక యువత మంచి మార్గంలో నడిచే విధంగా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఎన్నో సదస్సులు నిర్వహిస్తూ గంజాయి పూర్తిగా అరికట్టాలని పెంచలయ్య ఎన్నో కార్యక్రమాలు చేపట్టాడు కార్యక్రమం వల్ల గంజాయి మీద పోలీసు వారు ఉక్కు పాదం మోపుతున్న సందర్భంలో గంజాయి బ్యాచ్ కక్ష పెంచుకొని పెంచలయ్యాను అతి కిరాతకంగా హతమార్చారు ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే వాళ్ళని హతమార్చిన ఈ గంజాయి బ్యాచ్ కఠినంగా శిక్షించాలని డ్రగ్స్ గంజాయి రహిత రాష్ట్రంగా పెంచలయ్యాను చంపిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అజీజ్, అహ్మద్ భాష, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్, ఇన్సాఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు షాజహాన్, లతీఫ్, షబ్బీర్, మున్వర్, అలీ, షాకీర్, చిన్న పాల్గొన్నారు.

పెంచలయ్య హత్యకు నిరసనగా నెల్లూరు బంద్

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగాన్ని కల్పించి వారి పిల్లలను ప్రభుత్వమే చదివించాలని డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లా గతంలో ప్రశాంతతకు మారు పేరుగా ఉండేది కానీ ఈరోజు ఆ పరిస్థితి లేదని చిన్నచిన్న విషయాలకు కూడా మర్డర్లు చేసుకునే పరిస్థితి వచ్చిందంటే అందుకు కారణం గంజాయి మాఫియా చేస్తున్న ఆగడాలు ఈరోజు పెంచల య్య హత్య చేసిన వారిలో అంతా కూడా 19 నుంచి 21 వయసులో ఉన్నటువంటి యువకులేనని వీరందరిని చరిత్రలో పట్టించేందుకు ఈ గంజాయి మాఫియా విపరీతంగా చేస్తుందని దీనిని నివారించడంలో జిల్లాలోని పోలీస్ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని అందువలన వెల్లి ఈ హత్య జరిగిందని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వి రామరాజు సయ్యద్ సిరాజ్, కే.వినోదమ్మ, శాన్వాజ్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పఠాన్ జిలాని ఖాన్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మున్నా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మస్తాన్ మహిళా సంఘం నెల్లూరు నగర అధ్యక్ష కార్యదర్శులు వనజ, సోఫియా సిపిఐ నగర నాయకులుజ్యోతి, ఖాదర్ బాషా , ప్రత్యూష, వెంకటేశ్వర్లు,సిపిఎం నాయకులు ఎం మోహన్ రావు మాదాల వెంకటేశ్వర్లు జి నాగేశ్వరరావు రెహనా బేగం మస్తాన్ బి కత్తి శ్రీనివాసులు కటికల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజయ్ సుధీర్ , బిఎస్పి నాయకులు జానకిరామ్ సిపిఐ ఎంఎల్ నాయకులు కె రాంబాబు పౌర హక్కుల సంఘం నాయకులు అబ్బాయి రెడ్డి, వెంకటేశ్వర్లు , రైతు కూలీ సంఘం నాయకులు లక్ష్మిరెడ్డి, కొండమ్మ, రిపబ్లిక్ అని పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు మాబు,లతోపాటు పలువురు దళిత సంఘాలు, నాయకులు పాల్గొన్నారు. తెలుత గాంధీ బొమ్మ వద్ద వామపక్ష కార్యకర్తలకు పోలీసులకు మధ్య కొంత తోపులాట జరగడం పోలీసులు నాయకులను అరెస్టు చేయటం వల్ల తిరిగి వారిని విడుదల చేశారు. అదే అలాగే నెల్లూరు రూరల్ ప్రాంతానికి చెందిన వామపక్ష నాయకులు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి పలు వాహనాలను నిలిపి వేయడంతో నెల్లూరులో,జాతీయ రహదారి పైన దాదాపు రెండు గంటలసేపు వాహనాలు నిలిపివేయబడ్డాయి నగరంలో అన్ని వ్యాపార వాణిజ్య సంస్థలు మధ్యాహ్నం వరకు స్వచ్ఛందంగా మూసివేయడంతో పాటు ప్రైవేటు విద్యాసంస్థలు అన్నీ కూడా స్వచ్ఛందంగా ఈరోజు సెలవు ప్రకటించడమే కాక బందుకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

ప్రభుత్వానికి పార్టీ కార్యకర్తలే కీలకం :మంత్రి నారాయణ

(మొదటి పేజీ తరువాయి)

మరోసారి గుర్తు చేశారు.. మాట ప్రకారం ఆర్థిక సాయం కోరిన కార్యకర్తలకు 25వేల రూపాయలు వంతున ఇస్తున్నానన్నారు.. ఉపాధి ,ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు .సీఎం చంద్రబాబు నాయుడు, యువ నేత లోకేష్ ఆదేశానుసారం పార్టీ బలోపేతానికి ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రంలో డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, తహసీన్, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ,రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులు,బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ,టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి,టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల మధు,మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ,మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డీ ,కార్పొరేటర్లు ,టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు .

తోటపల్లి గూడూరు మండలంలో బంద్ విజయవంతం

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు : మండలంలోని నరకూరు సెంటర్లో మంగళవారం సిపిఎం నాయకుడు పెంచలయ్య హత్యకు నిరసనగా బంద్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మారుబోయిన రాజా మాట్లాడుతూ, ప్రజా గాయకులు పెంచలయ్య హత్యను సిపిఎం ఖండిస్తున్నామని తెలిపారు. గంజాయి ముఠాల ఆగడాలని అరికట్టాలని డిమాండ్ చేశారు.పట్టపగలు జరిగిన హత్యను నేతలు తీవ్రంగా స్పందించారు. హంతకులను తక్షణమే అరెస్టు చేయాలని తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని తెలిపారు. బాధిత కుటుంబానికి 50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు.అధికారంలోకి వచ్చిన 100 రోజులలో గంజాయి నిర్మూలిస్తామన్నారని,కానీ ఇచ్చిన మాట మాటలకే తప్ప చేతలలో లేదని విమర్శించారు. గంజాయి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా నిర్మించాలని కోరారు.ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య మాట్లాడుతూ హంతకులను పట్టణంగా శిక్షించాలని దుకాణదారులకు మండల ప్రజానీకానికి ప్రత్యేకించి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-కందుకూరు : రాష్ట్ర వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మంగళవారం కందుకూరు మండలం జీ మేకపాడు గ్రామంలో ఉదయం 8:00 గంటలకు గ్రామంలోని ప్రజలకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాలను గురించి వివరించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి వారి నుంచి సంతకాలు సేకరించారు. అనంతరం పార్టీ గ్రామ కమిటీల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు ఈదర రమేష్ బాబు, జీ మేకపాడు మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు బుస్సిరెడ్డి నాగేశ్వర రెడ్డి, మండల రైతు విభాగ అధ్యక్షులు గోగినేని రామాంజనేయులు, జిల్లా వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ఉపాధ్యక్షులు దొడ్డంరెడ్డి మదన్ మోహన్ రెడ్డి, జిల్లా వాలంటీర్ వింగ్ కార్యవర్గ సభ్యులు గూడపాటి రాజశేఖర్, మండల మహిళా ఉపాధ్యక్షురాలు వంగా సావిత్రి, మండల యూత్ విభాగం వైస్ ప్రెసిడెంట్ బొల్లిబోయిన వేణు గోపాల్, జీ మేకపాడు నాయకులు బుస్సిరెడ్డి బ్రహ్మారెడ్డి, అమ్మవరపు బ్రహ్మయ్య, బుస్సిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, గూడపాటి శివరామయ్య, గూడపాటి కామేశ్వరరావు, గూడపాటి మాల్యాద్రి, వరికూటి శివరామయ్య, బుస్సిరెడ్డి వేమారెడ్డి, బుస్సిరెడ్డి సుభాషిని, అంబవరపు బాలకొండమ్మ, ఉప్పతి వెంకటేశ్వర్లు, పప్పులేటి వెంకటేశ్వర్లు, గూడపాటి భరత్ కుమార్, నేలపాటి కొండయ్య, రాసపూడి కొండయ్య, గారపాటి దశరథ్ మరియు జీ మేకపాడు ప్రజలు తదితరులు పాల్గొని కోటి సంతకాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అకడమిక్ ఇన్ స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర -మర్రిపాడు : మండలంలోని పాఠశాలలలో ఖాళీగా వున్న ఉపాధ్యాయ పోస్టులలో తాత్కాలిక ప్రాతిపదికన అకడమిక్ ఇన్ స్ట్రక్టర్ ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారులు తిరుపతయ్య,ధనలక్ష్మి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.నందవరం ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ ఒక పోస్టు,కంప సముద్రం ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ ఒక పోస్టు,పొంగూరు ఉన్నత పాఠశాలలో ఎస్.జీ.టీ ఒక పోస్టు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.పై పోస్టులకు అర్హులైన అభ్యర్థులు వారి దరఖాస్తు ఫారాలను ఈ నెల 5 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల లోపల మండల విద్యాశాఖ కార్యాలయంలో అందజేయవలసిందిగా కోరారు.ఎంపికైన వారికి స్కూల్ అసిస్టెంట్ పోస్టుకు 12,500,ఎస్ జీ.టీ పోస్టుకు 10000 వంతున గౌరవ వేతనాన్ని చెల్లించనున్నట్లు తెలిపారు.

పెంచలయ్య హత్యకు నిరసన...మర్రిపాడులో శాంతియుత ర్యాలీ

విశాలాంధ్ర -మర్రిపాడు : పెంచెలయ్య హత్యకు నిరసనగా సిపిఐ (ఎం) జిల్లా నాయకులు పిలుపు మేరకు మంగళవారం మర్రిపాడు బస్టాండ్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించి జాతీయ రహదారిని నిర్బందించారు. ప్రభుత్వం గంజాయి మాపియాను అరికట్టి యువతను కాపాడాలన్నారు.అంతేకాక జిల్లా లో విచ్చలవిడిగా గంజాయి ని విక్రయిస్తున్న వారిని కఠినంగా శిక్షించి గంజాయి రహిత జిల్లాగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లోరైతు సంఘం జిల్లా నాయకులు వెంగయ్య, సిపిఎం మండల కార్యదర్శి రహంతుల్లా, మహిళా సంఘాల నాయకురాలు శ్యామలమ్మ, ప్రమీల, ప్రజలు పాల్గొన్నారు.

పరిష్కార వేదికకు సబ్ కలెక్టర్‌ను ఆహ్వానించిన సర్పంచ్

విశాలాంధ్ర-వరికుంటపాడు : వరికుంటపాడు గ్రామ సర్పంచ్ కొండేపోగు దిలీప్ కుమార్ కందుకూరు సబ్ కలెక్టర్ దామోదర్ హిమావంశీ ఐఏఎస్‌ని కలిసి గ్రామంలో ఉన్న పలు సమస్యలు గురించి సబ్ కలెక్టర్‌తో మాటాడటం జరిగింది. సమస్యల గురించి సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు, అదేవిదంగా గ్రామ పంచాయతీ పరిష్కార వేదికకు ప్రత్యేకంగా ఆహ్వానించారు.

మర్రిపాడులో రైతన్న మీకోసం...

విశాలాంధ్ర-మర్రిపాడు : మండలకేంద్రంలోని సచివాలయంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఆత్మకూరు ఏఎంసి చైర్మన్ జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఇంటింటికి తిరిగి రైతన్న మీకోసం కరపత్రాలను రైతులకు అందజేసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంద్వారా ఐదేళ్లలో రైతులను రాజులుగా చేసేందుకు ప్రభుత్వం ఐదు విధానాలతో అమలు చేయుచున్న కార్యాచరణ వివరాలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు మద్దతు ధర గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులు గుర్రం నాగేశ్వర మర్రిపాడు తెలుగుదేశం గ్రామ కమిటీ అధ్యక్షులు రాటకొండ వెంకటసుబ్బయ్య మండల రైతు సంఘం ఉపాధ్యక్షులు మాలపాటి వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి కవిత, మండల విస్తరణ అధికారి కె వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

భారీ వర్షాల కారణంగా గిరిజనులకు భోజనం ఏర్పాట్లు

విశాలాంధ్ర-ముత్తుకూరు : ద్విత్వా తుఫాన్ కారణంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఉపాధి లేక జీవనం దుర్భరంగా గిరిజనులకు మారడంతో ముత్తుకూరు చలివేంద్రం గ్రామంలోని సుమారు వందమంది గిరిజనులకు భోజనం ఏర్పాటు చేసినట్టు మండల టిడిపి అధ్యక్షులు నీల మల్లికార్జున యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తుఫాన్ కారణంగా భారీ వర్షాలు సుమా రు నాలుగు రోజులుగా కురుస్తూనే ఉన్నాయని రెక్కాడితే గాని డొక్కాడని గిరిజనులు పునీటి కాలువలపై ఆధారపడి చలివేంద్రం గిరిజనులు ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. భారీ వర్షాల కారణంగా ఉప్పునీటి కాలువల్లో ఆటుపోట్లు సక్రమంగా జరగక వేటకు వెళ్ళలేక పస్తులతో గడుపుతున్న పక్కనే ఉన్న తుఫాన్ షెల్టర్ లో నివాసం ఏర్పాటు చేసుకున్నారని వారందరికీ కూడా భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రతినిత్యం గిరిజనుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన ఆలోచన మేరకే తమ ఈ కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగు యువత మండల అధ్యక్షులు రాగాల శివకృష్ణ తమ వంతు సహకారం అందించినట్టు తెలిసింది. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు పట్టణ అధ్యక్షులు బోలిగర్ల శ్రీనివాసులు, నాయకులు నడవడి ముత్యం గౌడ్, గుంజి శీను, సుధీర్, రవి తదితరులు పాల్గొన్నారు.

చెన్నైలోని XIV అసిస్టెంట్ సిటీ సివిల్ కోర్టులో
I.A.No. 12/2024
IN O.S.No. 7306/2012

దక్షిణ ఆంధ్ర లూథరన్ చర్చి, సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం కింద నమోదు చేయబడిన సొసైటీ, దాని కార్యదర్శి శ్రీ దాసరి జాన్ సుందరం ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ...పిటీషనర్/వాది

-Vs-

శ్రీ యాగని ఆడమ్ మోసెస్ (మరణించారు),
సోదరి జేసుదాస్ మరియు ఇతరులు.
...ప్రతివాది/ప్రతివాదులు

ప్రతివాది/ప్రతివాది నం.4 కు నోటీసు

R4/D4) శ్రీ పర్రి సుబ్బరామయ్య,
నం. 26-3-1909, చంద్రమౌళి నగర్,
9వ వీధి, వేదాయపాళెం, SPSR నెల్లూరు జిల్లా,
A.P.

పైన పేర్కొన్న దరఖాస్తు 20.11.2025న మరియు గౌరవనీయ విచారణకు వచ్చిందని న్యాయస్థానం 4 ప్రతివాది కోసం పేపర్ ప్రచురణను ఆదేశించిందని దయచేసి గమనించండి. తదుపరి విచారణ తేదీ 10.12.2025న ఉంటుందని దయచేసి గమనించండి. తదుపరి విచారణ తేదీన దయచేసి స్వయంగా లేదా మీ న్యాయవాది హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలసినది. లేనియెడల మీకు వ్యతిరేకంగా తీర్మానించబడును.

కోర్టు ఉత్తర్వుల మేరకు
ఎస్.రాజ్‌ముకేష్
పిటిషనర్/వాది తరపున న్యాయవాది, చెన్నై

జలదంకిలో బంద్ సంపూర్ణం

విశాలాంధ్ర-జలదంకి : వామపక్షాల ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన బంద్ సంపూర్ణమైంది. మండల కేంద్ర మైన జలదంకిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలతో పాటు కార్యాలయాలు మూతపడ్డాయి. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు రావి మాల్యాద్రి, తాళ్లూరి మాల్యాద్రి ఆధ్వర్యంలో ఎర్రజెండాలు రెపరెపలాడాయి. నెల్లూరులో కే.పెంచలయ్య హత్యకు నిరసనగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి మాఫియా రాజ్యమేలుతుందని ప్రభుత్వం వెంటనే అరికట్టాలన్నారు. ప్రశ్నించినందుకు పెంచలయ్యను హత్య చేశారని, పెంచలయ్య కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం మాల్యాద్రి, ఆంథోనీ బాబు తదితరులు పాల్గొన్నారు.

మనుబోలు బంద్ నిర్వహించిన వామపక్షనేతలు

విశాలాంధ్ర -మనుబోలు: ప్రజానాట్యమండలి సిపిఎం నాయకులు పెంచలయ్య హత్యకు నిరసనగా మండల కేంద్ర మైన మనుబోలులో సిపిఎం నాయకులు బుధవారం బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు దేవ దానం మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలు వల్ల యువత చెడిపోతుందని, యువత దేశానికి వెన్నుముక యువత మంచి మార్గంలో నడిచే విధంగా డ్రగ్స్ రహిత జిలాగా తీర్చిదిద్దాలని ఎన్నో సదస్సులు నిర్వహిస్తూ గంజాయి పూర్తిగా అరికట్టాలని పెంచలయ్య ఎన్నో కార్యక్రమాలు చేపట్టాడు.కార్యక్రమం వల్ల గంజాయి మీద పోలీసు వారు ఉక్కు పాదం మోపుతున్న సందర్భంలో గంజాయి బ్యాచ్ కక్ష పెంచుకొని పెంచలయ్యాను అతి కిరాతకంగా హతమార్చారు. ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే వాళ్ళని హతమార్చిన ఈ గంజాయి బ్యాచ్ కఠినంగా శిక్షించాలని డ్రగ్స్ గంజాయి రహిత రాష్ట్రంగా పెంచలయ్యను హతమార్చిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిసి భాస్కర్, వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బయ్య, శివయ్య, అలెక్స్ తదితర నాయకులు పాల్గొన్నారు.

తలస్సేమియా బాధిత చిన్నారులకు చేయూత

విశాలాంధ్ర - దగదర్తి : తలసేమియా బాధిత చిన్నారులకు తమవంతు చేయూత అందిస్తామని పలువురు పేర్కొన్నారు. మంగళవారం రెడ్ క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ ను కావలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సీనియర్ సహాయకులు ఒగ్గు సుజల్ కుమార్, గ్రీన్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు వేమూరు గాయత్రి, విశ్రాంత ఉపాధ్యాయులు సీతారామయ్య, మార్కండేయలు సందర్శించి, అక్కడ రక్తమార్పిడి చేయించుకుంటున్న తలసేమియా బాధిత చిన్నారులతో, వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నిర్వాహకులు వారి చేతుల మీదుగా చిన్నారులకు మందులు, పౌష్టిక ఆహారం, భోజనం పొట్లాలు అందజేశారు. ఈ సందర్భంగా ఒగ్గు సుజల్ కుమార్ మాట్లాడుతూ తాను కొంతమంది చిన్నారులను దత్తత తీసుకుని వారికి ప్రతీనెలా అయ్యే మందులు, పౌష్టిక ఆహారం కొరకు అయ్యే ఖర్చు భరిస్తానని ప్రకటించారు. విశ్రాంత ఉపాధ్యాయులు సీతారామయ్య, మార్కండేయలు చిన్నారుల ఖర్చు నిమిత్తం తమ పెన్షన్ నుండి ప్రతీనెలా కొంతమంది మొత్తం అందజేస్తామని తెలుపగా, గ్రీన్ హాండ్స్ అధ్యక్షురాలు వేమూరి గాయత్రి తమ సంస్థ సభ్యుల నుండి ఆర్థిక సహకారంతో పాటు తలసేమియా బాధిత చిన్నారుల కోసం శిబిరాలు నిర్వహించి రక్తం సేకరిస్తానని హామీ ఇచ్చారు. వారిని రెడ్ క్రాస్ బాధ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తలసేమియా ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ పామూరు శ్రీధర్, కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్, జిల్లా పాలకమండలి సభ్యులు కె శ్రీహరిరెడ్డి, జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్ గాదిరెడ్డి హరనాథ్, విశ్రాంత యంఈఓ కల్లయ్య, బోరెడ్డి రజని, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి గుండాలను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: నెల్లూరు కల్లూరు పల్లిలో పెంచలయ్య హత్య కారణమైన గంజాయి గుండాలను కఠినంగా శిక్షించాలని సిపిఎం ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెం బస్టాండ్‌లో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువతను చెడు మార్గాల వైపు వెళ్లకుండా పెంచలయ్య వారిని వ్యాపారాలు, సామాజిక కార్యక్రమాల వైపు తీసుకెళ్లడంతో గంజాయి వ్యాపారం చేస్తున్న అక్కడ స్థానికంగా ఉన్న గుండాలు తమకు అడ్డంగా ఉన్నారని పెంచలయ్యను అత్యంత దారుణంగా నరికి చంపడాన్ని ఖండించారు.జిల్లాలో ఎక్కడ కూడా గంజాయి,మాదకద్రవ్యాలు లేకుండా అన్ని రాజకీయ పార్టీలు కలిసికట్టుగా అంతం చేయాలన్నారు.పోలీసులు గంజాయి వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి సంఘటన జరగకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, సిపిఎం మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు, సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జునరావు, రైతు సంఘం కార్యదర్శి పుత్తేటి మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు తాటిబోయిన నారాయణ,కార్యదర్శి తంబి రమణయ్య,కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు గరికపాటి సురేష్,నాయకులు పోతంశెట్టి శ్రీనివాసులు,మద్ది శెట్టి సురేష్, నన్నం మాధవయ్య, షేక్ ఖాదర్ భాషా, దత్త శ్రీ కోటయ్య క్రిష్ణ ప్రసాద్, మల్లికార్జున కార్యకర్తలు పాల్గొన్నారు.

గంజాయి,డ్రగ్స్‌కి వ్యతిరేకంగా పనిచేయడంనేరమా.!

విశాలాంధ్ర - ఉలవపాడు : గంజాయి, డ్రగ్స్‌కి వ్యతిరేకంగా పోరాటం చేసి కిరాయి గుండాలచే హత్య గావించబడిన కామ్రేడ్ పెంచలయ్య మృతికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు వ్యవస్థ ముందు చూపుతో వ్యవహరించాలని, డ్రగ్స్, గంజాయి విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, గంజాయి డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో అసువులు బాసిన పెంచలయ్యకు ఘనమైన నివాళులర్పిస్తూ మంగళవారం సిపిఎం నెల్లూరు జిల్లా కమిటీ పిలుపుమేరకు జిల్లా వ్యాప్త బంద్ పిలుపులో భాగంగా ఉలవపాడు అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమానికి సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ, సీపీఐ, వైయసీపి, బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు పాల్గొని పెంచలయ్య హత్యను ఖండించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం ప్రాంతీయ కమిటీ నాయకులు కత్తి. సుజాత,వైయస్సార్సీపి మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, 139 బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ మిరియం.శ్రీనువాసులు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీజిల్లా నాయకులు ఆర్. మోహన్, సిపిఐ నాయకులు దాసరి వెంకటరావు తదితరులు మాట్లాడారు. కమిటీ నాయకులు కొమరగిరి వెంకటేశ్వర్లు, పొట్లూరి రవి, జి ప్రసన్నకుమార్, జి శివకుమార్, మల్లవరపు అంకమ్మరావు, కత్తి. అనిల్, వీసం. సురేంద్ర, దనమ్మ, శిరీష,ఉలవపాడు మండల వైసీపీ జిల్లా బీసీ నాయకులు అమ్మనబ్రోలు బ్రహ్మయ్య జిల్లా ఎస్సీ సెల్ నాయకులు వెలిచెర్ల చంద్రశేఖర్ జిల్లా నాయకులు మరియు కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా నియోజకవర్గ యువజన బాగా అధ్యక్షులు మద్దసాని నవీన్ మండల ముస్లిం నాయకులు సయ్యద్ దస్తగిరి సాహెబ్ మండల నాయకులు మానం సుబ్బారావు అహ్మద్ భాషా పాల్గొన్నారు.

వర్షంతో ప్రజా దర్బార్ రద్దు

విశాలాంధ్ర - దగదర్తి : మండలంలో మంగళవారం ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడివో కార్యాలయంలో నిర్వహించ తలపెట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం వర్షం కారణంగా రద్దు అయింది. ఉదయం ఎడతెరిపిలేని వర్షం కురుస్తుండటంతో ప్రజలకు ఇబ్బందులు కలగకూడని రద్దు చేశారు. ఆయా గ్రామాల నాయకులు ముందస్తు సమాచారం ప్రజలకు అందజేశారు. త్వరలోనే ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని నాయకులు తెలిపారు..

ఇంటి దరఖాస్తుకు గడువు పెంపు

విశాలాంధ్ర - దగదర్తి : ప్రతి పేదవాడికి ఇల్లు ఉండాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వ గృహ నిర్మాణంకు సంబంధించిన అవాస్ ప్లస్ సర్వేలో ఇల్లు లేని వారు నమోదు చేసుకొనుటకు గడువును డిసెంబర్ 14 వరకు పొడిగించడం జరిగిందని దగదర్తి మండల టీడీపీ క్లస్టర్ ఇంచార్జి జలదంకి శ్రీహరి నాయుడు మంగళవారం తెలిపారు. టీడీపీ నాయకులు ఇళ్లు లేని వారిని గుర్తించి సర్వే యాప్ ద్వారా సర్వే కార్యక్రమంలో సచివాలయ అధికారులతో కలసి పాల్గొని, ఇళ్లు లేని వారికి ఇళ్లు మంజూరు అయ్యేలా చూడాలని ఆయన పిలుపునిచ్చారు.

నూతన ఇక్కు నిర్మాణాలకు 14 వరకు దరఖాస్తులకు అవకాశం

విశాలాంధ్ర-కొండాపురం : పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయి. ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించుకునే విధంగా ప్రతి ఒక్కరూ గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు లబ్ధిదారులను గుర్తించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ వారిని సంప్రదించి ప్రతి లబ్ధిదారునికి ఇళ్లు మంజూరుకు కృషి చేయవలసిందిగా కోరుకుంటున్నాను. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ పొలినేని చంద్రబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మండలంలో ఉండే నాయకులు, కార్యకర్తలు ప్రతి లబ్ధిదారునికి ఇల్లు నిర్మించుకునేందుకు తమ వంతు కృషి చేయవలని కోరారు.

వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర- కలువాయి : రెవెన్యూ వ్యవస్థలోని వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మంగళవారం స్థానిక తాసిల్దార్ వి.వి. కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వీఆర్ఏ అధ్యక్షుడు చెంచయ్య మాట్లాడుతూ. గ్రామ రెవెన్యూ సహాయకులుకు తక్షణమే పేస్కేల్ జీతాలు పెంచాలని, అర్హత ఉన్న వీఆర్ఏలకు వీఆర్వోగా గాని, రికార్డ్ అసిస్టెంట్ గా ప్రమోషన్ ఇవ్వాలని అటెండర్ మరియు నైట్ వాచ్మెన్ ప్రమోషన్ కోటాను 20% నుండి 70% పెంచాలని, అక్రమ డ్యూటీలను రద్దు చేయాలని తెలిపారు. అదేవిధంగా ఈనెల 5వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్ఏలు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నుండి యువతను కాపాడండి : పిడిఎస్‌యూ

విశాలాంధ్ర-కావలి :గంజాయి డ్రగ్స్. మత్తు పదార్థాల నుండి విద్యార్థుల నుయువకులనుకాపాడాలని. జిల్లా బందులో భాగంగా బందులో మంగళవారం కావలి పట్టణంలో అన్ని స్కూళ్లల్లో, కాలేజీల్లో తిరిగి,బంద్ నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సునీల్ ప్రసంగించారు. పెంచలయ్యనుచంపిన వ్యక్తులను ఎన్‌కౌంటర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా సభ్యులు ఖాదర్, మస్తాన్, శ్రావణ్.పాల్గొన్నారు.

రాపూరు మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలి

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని ఎంఆర్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవింద రంగయ్య మాదిగ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రంగయ్య మాదిగ మిడియాతో మాట్లాడుతూ రాపూరుతో పాటు సైదాపురం, కలువాయి మండలాలను నెల్లూరు జిల్లా లోనే కొనసాగించాలని రాపూరు పట్టణంలో గురువారం ఉదయం 10 గంటలకు సిద్ధిలయ్య సెంటర్ నుండి ప్రారంభమయ్యే భారీ ర్యాలీకి రాపూరు మండలంలోని ప్రజలందరూ కులాలకు, మతాలకు, పార్టీలకు, వర్గాలకు అతీతంగా రాపూరు మండలం నెల్లూరు జిల్లాలోనే ఉండాలని కోరుకునే ప్రతి ఒక్కరు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

కొండయ్య అంత్య క్రియలకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర -రాపూరు:మండలంలోని గొనుపల్లి గ్రామానికి చెందిన ఎగువ సంఘం కాలనీ నివాసి కొప్పల కొండయ్య మంగళవారం మృతి చెందారు. టీడీపీ గోనుపల్లి గ్రామ అధ్యక్షులు ఈగా రాజారెడ్డి వాళ్ల కుమారుడు రత్తయ్యను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్య క్రియల ఖర్చులకు రూ.5000ను ఆర్థిక సహాయంగా అందజేశారు.

పోకూరు పాఠశాలలో ఎస్ఏ హిందీ పోస్ట్‌కు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోకూరులో ఎస్ ఏ హిందీ పోస్ట్ ఖాళీగా ఉన్నదని మండల విద్యాశాఖ అధికారి పి. మాల్యాద్రి రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత కలిగినటువంటి నిరుద్యోగులు దరకాస్తును మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఈనెల 5వతేదీ శుక్రవారం సాయంత్రం లోపల సమర్పించవలసినదిగా తెలియజేశారు.

దత్తాత్రేయ స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.19,45,513

లింగసముద్రం-విశాలాంధ్ర : మండలంలో మొగిలిచర్ల సిద్ధి పొందిన అవధూత శ్రీ దత్తాత్రేయ స్వామివారి మందిర హుండీ లెక్కింపులో రూ. 14,85,251 ఆదాయం వచ్చింది. అన్నదానం హుండీ ద్వారా రూ. 4, 60, 262, రెండు హుండీల మొత్తం రూ. 19, 45, 513 వచ్చినట్లు ఆలయ ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ వివరించారు ఈ హుండీ లెక్కింపులో పర్యవేక్షకులుగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ కందుకూరు ఇన్స్పెక్టర్ సత్యనారాయణ వ్యవహరించారు.

పొదలకూరులో పెంచలయ్య హత్యకు నిరసనగా బంద్

విశాలాంధ్ర - పొదలకూరు :పొదలకూరులో మంగళవారం గంజాయి ముఠా చేతిలో హత్యకు గురైన పెంచలయ్య సంఘటనను నిరసిస్తూ బంద్ జరిగింది. వామపక్ష, ప్రజా సంఘాలు తలపెట్టిన జిల్లా బంద్ లో భాగంగా పొదలకూరు బస్టాండ్ సర్కిల్ లో సిపిఎం, విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నానిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్ సిఐటియు మండల కార్యదర్శి పంచాయతీ శ్రీనివాసులు మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలు వల్ల యువత చెడిపోతుందన్నారు. అవగాహన సదస్సుల వల్ల గంజాయి మీద పోలీసు ఉక్కు పాదం మోపుతుండడంతో గంజాయి బ్యాచ్ కక్ష పెంచుకొని పెంచలయ్య ను అతి కిరాతకంగ హతమార్చిందని ఆరోపించారు. ఇలాంటి సంఘటన రాష్ట్రంలో ఎక్కడా పునరావృతం కాకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు గౌరి, మహేంద్ర, వెంకటేశ్వర్లు, ఎస్సీ ఎస్టీ నాయకులు, పాండు రషీద్, ఎస్ఎఫ్ఐ నాయకులు మస్తాన్, అనిల్, మోక్ష, సాయి, తదితరులు పాల్గొన్నారు.

సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఇంద్రాణి

విశాలాంధ్ర-కందుకూరు : గత వారంలో కందుకూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి కొత్త మెడికల్ సూపరింటెండ్‌గా డాక్టర్ ఇంద్రాణి నియమితులైన సందర్భంగా మంగళ వారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఆసు పత్రి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.డాక్టర్ ఇంద్రాణి మాట్లాడుతూ, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించ డమే తన ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది, వైద్యులతో సమన్వయం పెంచి కొత్త వైద్య సేవలను తీసుకురావడానికి కృషి చేయడంతో పాటు కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి రాష్ట్రంలోనే మంచి పేరు తీసుకు రావడానికి కృషి చేస్తాను అని సేవా కార్యక్రమాల్లో పారదర్శ కత, రోగుల సమస్యల పరిష్కారం, అత్యవసర సేవల బలోపేతానికి కృషి చేస్తానని ఇంద్రాణి హామీ ఇచ్చారు. కందుకూరు ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపర్డెంట్ బాధ్యతలు స్వీకరించిని డాక్టర్ ఇంద్రాణి ని ఆసుపత్రి సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

తల్లిదండ్రుల సంరక్షణ చట్టం పకడ్బంధీగా అమలు చేయాలి

దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి డిమాండ్

విశాలాంధ్ర-కావలి : తల్లిదండ్రుల సంరక్షణ చట్టం పకడ్బంధీగా అమలు చేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. ఆర్‌డిఓ కార్యాలయంలో డివిజన్‌స్థాయి తుఫాన్ సమీక్ష సమావేశం జరిగిన తర్వాత కలెక్టర్ హిమాన్షు శుక్లాకు వినతి పత్రం అందచేసారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో తల్లిదండ్రులు ఆస్తులను వ్రాయించుకొని తల్లిదం డ్రులను బయటకు గెంటి వేస్తున్నారని తెలిపారు. పొలాలు, స్థలాలు రిజిస్ట్రేషన్‌లు చేయిం చుకొని కుమారులు, కోడళ్ళు తల్లిదండ్రులను బయటకు గెంటి వేస్తున్నారని తెలిపారు. ఇది సామాజిక సమస్య అయిందని తెలిపారు. రిజిస్ట్రేషన్‌లు చేయించుకోవడం, ఆస్తులను తమ పిల్లల పేర్ల మీద వ్రాయించుకోవడం తదనంతరం ఇంటి నుండి గెంటి వేస్తున్నారని తెలిపారు.వారు సమాజంలో యాచకులుగా మారుతున్నారని తెలిపారు. అలాంటి వారిపట్ల తల్లిదండ్రుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం ఎవరైనా నిరాదారణకు గురిచేసిన ఆస్తులు వ్రాయించుకొని బయటకు గెంటి వేసినట్లు నిర్ధారణ అయితే 10 సంవత్సరాల శిక్ష ఉందని తెలిపారు. వృద్ధులు అయిన ముక్కు సుబ్బారావు తన కుమారుడు అయిన ముక్కు సుకుమార్ ఇళ్ళు వ్రాయించి ఇవ్వలేదని పెట్రోల్ పోసి తగలబెడుతానని బెదిరిస్తున్నారని తెలిపారు. జిల్లాలో అనేకమంది రోడ్లు పాలవుతున్నారని తెలిపారు. ఈవిషయాలపై కలెక్టర్‌కు అర్జీ రూపంలో విజ్ఞప్తి చేయగా తప్పకుండా చట్టాన్ని అమలు చేస్తామని ఆర్‌డిఓకి అప్పీలు చేయాలని తర్వాత తన వద్దకు తీసుకొని రావాలన్నారు. ముక్కు సుబ్బారావు, కె నరసింహరావు, హరిబాబు, తిరుపతి పాల్గొన్నారు.

గంజాయి ముఠా లీడర్ కామాక్షి బయటికొస్తే పెంచలయ్య చావుకు అర్థం లేదు : జనసేన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : గంజాయి పై పోరాటంనడుపిన పెంచలయ్య కుటుం బానికి,వారి సంకల్పానికి తోడుగా జనసేన ఉంటుంది. జనసేన జిల్లా కార్యదర్శి కిషోర్ గునుకుల అన్నారు మంగళవారం ఆయన పెంచలయ్య ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడిప్యూటీ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కి ఈ సమస్య తెలపాలని వారైతేనే ఈ గంజాయి సమస్యను సమూలంగా రూపుమాపగలరన్న వారి అభీష్టాన్ని అధిష్టానానికి తెలియజేస్తాం.ప్రభుత్వం అన్ని విధాలబాధితుల కుటుంబాన్ని ఆదుకుంటుంది,గంజాయి ముఠా దాష్టికానికి బలైన పెంచ లయ్య కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావలసిన సహాయ సహకారాల గురించి పెద్దలతో చర్చిస్తామని.ఎటువంటిబెదిరింపులకుభయపడవద్దని వారి సంకల్పనకు తోడుగా జనసేన పార్టీ కూడా కలిసి ఉందని కిషోర్ తెలిపారు.

మంట కలిసిన మానవత్వం

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు :తోటపల్లి గూడూరు మండలంలోని కొత్త కోడూరు గ్రామంలో ఒక అమానుష ఘటన మంగళవారం వెలుగు చూసింది. ఒక మహిళ విషయంలో మానవత్వం లేకుండా మానవత్వమే మంట కలిసిందా అంటూ కొత్త కోడూరు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు స్థానిక గ్రామస్తుల వివరాల మేరకు ఆ మహిళను ఇంట్లోనే బంధించి ఉంచుతున్నారన్న వార్త స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది.ఆమెకి పెన్షన్ కూడా వస్తుందని కానీ చేతికి రాకుండానే మరెవరికో చేరుతుందని గ్రామ స్త్రీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖైదీలకు వేసినట్టుగా ముందు నుంచి అన్నం వేస్తున్నట్లు తెలిసింది అన్నారు.మనిషిగా గౌరవం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మాట్లాడలేని స్థితిలో ఉన్న ఆమెను ఇలా నిర్బంధించడం అమానుషమని అన్నారు. ఆమె ఆరోగ్యం గురించి ఎవరికీ పట్టదని ఆవేదన వెలిబుచ్చారు.మానవ హక్కుల సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు స్పందించి ఆమెకు తగిన న్యాయం చేయాలని కోరారు.ఈ ఘటన గ్రామ మహిళల భద్రతపై మరోసారి పెద్ద చర్చనీయాంశంగా మారిందని గ్రామస్తులు వాపోవడం విశేషం.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత:సామాజికవేత్త మాలకొండ రెడ్డి

విశాలాంధ్ర-కావలి :సమాజంలో విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రముఖ సామాజిక ఉద్య మ కార్యకర్త ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రోజురోజుకు సమాజంలో వాయు కాలుష్యం, ధ్వనికాలుష్యం, జల కాలుష్యం పెరిగి ప్రతి ఒక్కరికి ఆరోగ్యం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పౌరు సమాజం అడవులనుకాపాడుకొని విరి విగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షించుకోవాలని కోరారు. పట్టణ ప్రాంతం కాంక్రీట్ జంగిల్ గా మారిపోయింది ఎవరు వీధుల్లో కూడా మొక్కలు నాటడం లేదు తద్వారా కార్బన్ డయాక్సైడ్ పెరిగి ఆరోగ్యం క్షీణిస్తుంది. స్వచ్ఛమైన గాలి పీల్చుకొని ఆరోగ్యంగా జీవించడం కొరకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లను నియంత్రించి ప్లాస్టిక్ ను వినియోగం నివారించి గుడ్డసంచులు శుభకార్యాలు అయితే దోనెలువిస్తర్లు వాడు కొని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తే ఆరోగ్య వంతమైనసమాజాన్ని నిర్మించుకొని వ్యాధులకు దూరంగా జీవించవ చ్చునని తెలిపారు.

మామిడిపూడికి రోడ్డును వేయాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు : ముత్తుకూరు బిసి కాలనీ నుండి మామిడి పూడి వైపుగా వెళ్లే రోడ్డును వేయాలని మండల ఆవాజ్ ఆధ్వర్యంలో స్థానిక సాయిబాబా గుడి వద్ద నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ చేయడం జరిగింది.సీనియర్ అసిస్టెంట్ సునీల్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్. రషీద్ మాట్లాడుతూ 34 గ్రామాలకు కలుపుతున్న ప్రధానమైన రోడ్డు కోన్ని సంవత్సరాలుగా గుంటలమయం గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రం నుండి ఏపీ జెన్కో, సెయిల్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులకు ఉద్యోగులు కార్మికులు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారు అన్నారు.వర్షాకాలంలో గుంతల్లో నీరు నిల్వ చేరడంతో దాని లోతు కనిపించక చాలా మంది పడిపోయి ప్రమాదాలు జరిగిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. ఈ రోడ్డు సరిగా లేకపోవడం వల్ల దాని వల్ల వచ్చే దుమ్ముతో రోడ్డు పక్కన ఉన్న షాపుల వారు కూడా అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. అధికారులు స్పందించి వీలైనంత త్వరగా ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాధయ్య, రైతు సంఘం నాయకులు శ్యామ్ ప్రసాద్, ఆటో యూనియన్ నాయకులు తో పాటు ఆవాజ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ అక్బర్, షేక్ మోహిద్, సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్, ఉపాధ్యక్షుడు షేక్ సిరాజ్, కమిటీ సభ్యులు అల్లాబక్షు, రబ్బాని, అలీ, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి రహిత రాష్ట్రంగా మారుస్తామన్న హామీని విస్మరించిన ప్రభుత్వం :సామాజిక కార్యకర్త సి.శారద

విశాలాంధ్ర-కావలి :గంజాయికి వ్యతిరేకంగా పోరాడుతూ హత మార్చబడిన గురైన కామ్రేడ్ పెంచలయ్య హత్యకు ఏం జవాబు చెపుతుందో గంజాయి మత్తుపదార్థాలకు యువత బానిసలై పెడ దారులు తొక్కుతూ నేరప్రవృత్తికి లోబడి శాంతిభద్రతలకు భంగం కలిగించడమే కాకుండా., యువభారతాన్ని నిర్వీర్యం చేస్తున్న తరుణంలో 'గంజాయి నిర్మూలనకు కృషి చేస్తున్న కామ్రేడ్ పెంచ లయ్య అత్యంత దారుణంగా ' గంజాయి స్మగ్లర్ల ముఠా చేత పట్ట పగలు హత్యకావించబడటం అత్యంత దారుణం హెూం మినిస్టర్ దీనికి ఎందుకు స్పందించడం లేదు? హతుని కుటుంబాన్ని పరామర్శించడానికి ఎందుకు రాలేదో చెప్పాలి పెంచలయ్య కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వాలి . పెంచలయ్య కుటుంబానికి యాభై లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఎంఆధ్వర్యంలో జరిగిన ఆందోళనను అణచివేసేందుకు ప్రభుత్వం పోలీస్ చర్య తీసుకోవడం ఎవరి తృప్తి కోసమో చెప్పాలి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేర్చకుండా తప్పించు కుంటున్న ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని ప్రజలు ఎలా భావిస్తారు ? ప్రభుత్వం తక్షణమే స్పందించి కామ్రేడ్ పెంచలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పదవ తేదీకి మార్పు

విశాలాంధ్ర-కావలి : వెంకటాచలంలో సీఆర్పీ సెంటర్‌లో మూడో తేదీ దివ్యాంగులకు ఇచ్చే ఉపకరణాలు అనగా ట్రై సైకిళ్లు ఎల క్ట్రానిక్ రైస్ సైకిల్లు వీల్ చైర్లు చేతి కర్రలు చెవిటి మిషన్లో లాప్టా ప్‌లు ఇవన్నీ తుఫాను కారణంగా పదవ తేదీ నాడు ఇచ్చుట జరు గును అందుకని దివ్యాంగులందరూ గమనించగలరు మూడో తేదీ జరగాల్సిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం అని వెంకటా చలంలో డిసెంబర్ 10వ తేదీన జరుపుటకు ప్రభుత్వం వారు నిర్ణయించారని టీడీపీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు కావలి దివ్యాంగుల కాలనీ ప్రెసిడెంట్ వికలాంగుల హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి మండల వెంకటరావు తెలిపారు.

షేక్.సాఫియా పుట్టినరోజున పేదలకు దుప్పట్లు వితరణ

విశాలాంధ్ర-కావలి :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 పథకంలో భాగం గా సంయుక్త సేవా సంస్థ పి4 ద్వారా దత్తత తీసుకున్న శివరామ సుబ్బయ్య గిరిజన కాలనీలోని బంగారు కుటుంబాలకు మంగళవారం కావలి పట్టణం నివాసులు పోలీస్ కానిస్టేబుల్ అయిన షేక్.బాబుల్-రమీజా దంపతుల సహ కారంతో వారి కుమార్తె చిన్నారి షేక్.సాఫియా 8వ పుట్టినరోజు సందర్భంగా దుప్పట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, వైకుంఠ పురం సచివాల యం అడ్మిన్ వినోద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాల యం అడ్మిన్ వినోద్ మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ పి4 ద్వారా దత్తత తీసుకున్న శివరామ సుబ్బయ్య గిరిజన కాలనీలోని బంగారు కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేయించిన దాతలు షేక్ బాబుల్ - రమీజ దంపతులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా చలి తీవ్రత ఎక్కువగా ఉందని ఇటు వంటి సమయంలో దుప్పట్లు పంపిణీ చేయడం మంచి అలోచనని తెలిపారు. పిల్లల పుట్టినరోజు ఈ సందర్భంగా వారి కుమార్తె చిన్నారి షేక్ సాఫియాకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నామన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ పుట్టిన రోజు జరుపుకునే చిన్నారి షేక్. సాఫియాకు సంయుక్త సేవాసంస్థ ద్వారా హృదయ పూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు చిన్నారికి మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు. అలాగే నేటి దాతలు సంయుక్త సేవా సంస్థ సభ్యులు షేక్ బాబుల్ - రమీజ దంపతులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

పెంచలయ్య హత్యకు నిరసనగా వామపక్ష పార్టీలు రాస్తారోకో

విశాలాంధ్ర-కావలి : కామ్రేడ్ పెంచలయ్య హత్యకు నిరసనగా వామపక్ష పార్టీలు ప్రజా సంఘాలు ఇచ్చిన నెల్లూరు జిల్లా బంద్ పిలుపులో భాగంగా మంగళవారం కావలిలో ఏరియా ఆసుపత్రి వద్ద నుండి వామపక్ష పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శనగా బయలుదేరి కోర్టు దగ్గర నుండి తిరిగి ఆర్టిసి బస్టాండు సెంటర్‌కు ప్రదర్శనగా చేరుకొని అక్కడ రాస్తారోకో నిర్వహించడం జరిగింది. దీనివలన వాహనాలు భారీగా ఆగిపోవడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు పసుపులేటి పెంచలయ్య, సిపిఐ నాయకులు కోపర్తి నాగరాజు, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎల్.లక్ష్మారెడ్డి, ఎంఆర్‌పిఎస్ నాయకులు జి వెంకటేశ్వర్లు, యుడిఎస్‌యు మాజీ నాయకులు కే భాస్కర్, మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ఆర్డిటి కాలనీలో నివాసం ఉంటున్న సిపిఎం కార్యకర్త ప్రజా కళాకారుడు కామ్రేడ్ పెంచలయ్యను గంజాయి మూకలు హత్య చేయడాన్ని ఈ సందర్భంగా తీవ్రంగా ఖండిస్తు ఆయనకు జోహార్లు అర్పిస్తున్నామన్నారు. పెంచ లయ్య నివాసం ఉంటున్న కాలనీలో గంజాయి డ్రగ్స్ ఇతర మాదక ద్రవ్యాలు ను అమ్మకుండా ఆ కాలనీలో యువతని ప్రజలను చైతన్య పరుస్తూ మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట వేయడంతో గంజాయి మూకలు పథకం ప్రకారం హత్య చేశారని ఇలాంటి మూకలను కఠినంగా శిక్షించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో లేనప్పుడు గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాలు ఈ రాష్ట్రంలో లేకుండా చేస్తామని చెప్పిందని అధికారంలోకి వచ్చిన తరువాత చూసి చూడనట్లుగా ఉన్నదని దీనివలన గంజాయి అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం గంజాయి ఇతర మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాలని గట్టి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్ గంజాయి అంతిమించే వరకు గతంలో జరిగిన సారా పోరాటం లాగా పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు ఎస్ వెంకయ్య, పి తిరుపాలు, వై కృష్ణమోహన్, బి కృష్ణయ్య, జై మధుసూదన్ రావు, సిపిఐ నాయకులు పి బోస్ ,డి దర్గా బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు చేవూరి కిరణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు పి వినీల్, ఎస్.కె అహ్మద్, డివైఎఫ్ఐ నాయకులు కే చెన్నయ్య, మహిళా సంఘం నాయకులు ఎం శైలజ ఎస్ కె షబీర షామీమా తోపాటు వామపక్ష ప్రజా సంఘా లో ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.